# 'నాటిన ప్రతి మొక్క జీవం పోసుకోవాలి'



ఎంజీఐటీ కళాశాలలో హరితహారంలో పాల్గొన్న విద్యార్థులు



మొక్కలు నాటేందుకు తరలివస్తున్న కళాశాల విద్యార్థులు

**మణికొండ, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ):** భవిష్యత్తు తరాల ఉజ్వల జీవనానికి హరితహారం నాందిగా నిలుస్తుందని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జయశంకర్ అన్నారు. తెలంగాణకు హరితహారం పేరిట శుక్రవారం గండిపేటలోని ఎంజీఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలను నాటి సంరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ జయశంకర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ప్రతిఒక్కరూ మొక్కలను నాటి రాష్ట్రాన్ని హరితవనంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాటిన ప్రతి మొక్క జీవం పోసుకునేలా చొరవచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి రవిచందర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్
Sat, 07 September 2019
https://epaper.ntnews.com/c/43298702

# 'ఎంజీఐటీ'లో హరితహారం



**మొక్కలు నాటుతున్న విద్యార్థులు**

**మణికొండ:** గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల (ఎంజీఐటీ)లో శుక్రవారం జాతీయ సేవా సంస్థ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయశంకర్ మాట్లాడుతూ మొక్కలను విరివిగా పెంచి పచ్చదనాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
Sat, 07 September 2019
https://epaper.sakshi.com/c/432